నగరంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలో శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడిఈ టౌన్ 1 ఆర్.చంద్రశేఖర్, ఏ డి ఈ టౌన్ 2 తోట రాజశేఖర్, ఏ డి ఈ టౌన్ 3 పి వీరేశం శుక్రవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డి2 పరిధిలో తిలక్ గార్డెన్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి సరస్వతి నగర్ ఫీడర్ మరమ్మత్తులు కారణంగా సరస్వతి నగర్, గోపాల్ బాగ్, ద్వారకా నగర్ ,రెడ్ క్రాస్ ప్రాంతంతో పాటు డి3 పరిధిలో దుబ్బా సెక్షన్ పరిధిలో 11 కెవి రైతు బజార్ ఫీడర్లో మరమ్మతుల నేపథ్యంలో గౌతమ్ నగర్, రైతు బజార్ ఏరియా, న్యూ ఎన్జీవోస్ కాలనీ, జన్మభూమి రోడ్డు కరెంట్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు పేర్కొన్నారు. డి4 పరిధిలో వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్‌లో సిటీ మరమ్మత్తుల కారణంగా వినాయక్ నగర్, శ్రీనగర్ కాలనీ, గాయత్రి నగర్ ,చంద్ర నగర్, పద్మా నగర్ రోడ్, కోటగల్లి, నాల్కల్ రోడ్, సాయి కపా నగర్, ఆకుల పాపయ్య రోడ్డు ప్రాంతాలలో, డి1 పరిధిలో పవర్ హౌస్ 11 కెవి రాజరాజేంద్ర ఫీడర్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా గాజులపేట్, శివాజీ నగర్, ఆనంద్ నగర్ సీతారాం నగర్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సమయంలో విద్యుత్ వినియోగాలు సహకరించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

నగరంలో సీడ్స్‌షాపుల్లో తనిఖీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



సీడ్స్ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

నిజామాబాద్ నగరంలోని గోదాం రోడ్డు లో గల విత్తన డీలర్ షాపులను మండల వ్యవసాయ అధికారి సౌమ్య తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నగరంలోని డీలర్ షాపులలో ప్రత్యేకతనిఖీలను నిర్వహిస్తున్నారు. తనిఖీల నిర్వహిస్తూ డీలర్లకు సూచనలు చేశారు. ప్రతి డీలర్ దగ్గర ఏ రైతుకు ఏ విత్తనాలను అమ్ముతున్నారు, ఏ రకపు విత్తనాలను అమ్ముతున్నారు, ఏ కంపెనీకి సంబంధించిన విత్తనాలను అమ్ముతున్నారు, ఎంత ధర ది అమ్మకం చేపడుతున్నారో వివరాలు కంపెనీల లాట్ నెంబర్ అన్ని అంశాలను ఇన్‌వైస్‌లో పొందుపరిచి బిల్లును రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్వేత పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ డిమాండ్.. కలెక్టరేట్‌లో వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు

ఆశాలకు నష్టం కలిగించేలా ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ వర్కర్ల సమస్యల పైన కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ' రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 19 సం.ల నుండి పని చేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యుహెచ్ ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ, ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయాన్ని ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు. దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. 2023 జూన్ 5న జరిగిన ఆశాల టెలీకాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు గారు ఆశాల ఎగ్జామ్స్ రద్దు చేస్తున్నామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు మళ్ళీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదు.'

'ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టడం ద్వారా ప్రభుత్వం ఇచ్చే సర్టిఫికెట్ వల్ల ఆశాలకు కలిగే లాభాలు ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ఏమీ లేవు. అంటే ఏఎన్ఎం ప్రమోషన్ లాంటి తదితర ఎలాంటి సౌకర్యాలు అందులో లేవు. కేవలం ఆశాల పనిని, పనుల పట్ల ఆశాల యొక్క జ్ఞాపకశక్తిని కొత్తగా నిరూపించుకుంటే ఒక సర్టిఫికెట్‌కు రూ.5,000/-లు ఇస్తామని ప్రభుత్వం సర్క్యులర్ తెలియజేసింది. ఆశాలు అనేక సంవత్సరాల నుండి కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా కొత్తగా ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణులు అయితే రూ.5,000/-లు బిక్షం వేస్తామనడం అన్యాయం. ఎగ్జామ్ రాసిన వారికి అందులో ఎలాంటి ఉపయోగాలు లేవు. పైగా ఎగ్జామ్ రాసి ఫెయిల్ అయిన వారిని, మొత్తమే ఎగ్జామ్ రాయలేని పరిస్థితిలో ఉన్న ఆశాలను తర్వాత ప్రభుత్వం ఏమైనా చేసే అవకాశం అంటే పని నుండి తొలగించే ప్రమాదం లేకపోలేదు.' కావున ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నిరాడంబరంగా నిర్వహించాలి

- 9 గంటలలోగా కార్యాలయాల్లో జెండా ఎగురవేయాలి
- ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజాప్రతినిధులు పాల్గొంటే
- రాజకీయ ప్రసంగాలు చేయనీయొద్దు
- తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరిని వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు పతాకావిష్కరణ చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా చూడాలన్నారు. ఒక్క కలెక్టరేట్ మినహా అంతటా ఉదయం 9 గంటల లోపు పతాకావిష్కరణ జరగాలన్నారు. కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉదయం 8.30 గంటలకు జిల్లా కలెక్టర్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సరిగ్గా 9.00 గంటలకు కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకా విష్కరణ గావిస్తారన్నారు. పిమ్మట పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి తాను ప్రసంగిస్తానని కలెక్టర్ చెప్పారు. అమరవీరుల స్థూపం, కలెక్టరేట్ లోని దయాస్ వద్ద అందమైన పూలతో, జూన్ 1,2 తేదీలలో కలెక్టరేట్‌ను మూడు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అవార్డుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవని స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ రావు, డిఎస్పీ యాకుబ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు దయానంద్, వరదారెడ్డి, భాగ్యలక్ష్మి, కోటేశ్వర్లు, రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్జి ఎంపీపీగా వినీత

పట్టు సాధించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



ఇన్‌చార్జి ఎంపీపీని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నాగిరెడ్డిపేట్ ఇన్‌చార్జి ఎంపీపీగా టేకులపల్లి వినీత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా జడ్పి సీఈవో చంద్రనాయక్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో పర్బన్న తెలిపారు. గత రెండు రోజుల క్రితం వైస్ ఎంపిపిగా ఎన్నికైన పోచారం ఎంపీటీసీ టేకులపల్లి వినీత శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో పర్బన్న ఎంపీపీ కార్యాలయానికి సంబంధించిన ఫైళ్లపై సంతకాలు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తో పాటు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోతే శ్రీనివాస్ తో పాటు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇన్చార్జి ఎంపిపి వినితకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు.

వచ్చే వారం నుంచి కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లో పోలీస్ శాఖ, ఆర్.టి.ఎ శాఖల ఆధ్వర్యంలో వచ్చే వారం నుండి కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో వచ్చే వారం నుండి జిల్లా పోలీస్ శాఖ, ఆర్.టి.ఎ శాఖల ఆధ్వర్యంలో "కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్" నిర్వహిస్తామని అన్నారు. ఈ " కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్ లో" భాగంగా వాహనాల నెంబర్ ప్లేటు పూర్తిగా లేనివి, వాహనాల నెంబర్ ప్లేటు సరిగ్గా లేనివి, వాహనాల నెంబర్ తారుమారు చేసినవి, మద్యం సేవించి వాహనం నడిపే వారిని (డ్రంక్ అండ్ డ్రైవ్, సెంకండ్ హ్యాండ్ బండి కొన్న తరువాత ఓనర్షిప్ ట్రాన్స్ ఫర్ చేసుకొలేనివారిపై ఆ వాహనాన్ని అమ్మినవారిపై, ఆ వాహనాన్ని కొన్న వారిపై కేసు నమోదు చేయనున్నట్టు తెలిపారు. వాహనంను మైనర్లు నడిపినట్లయితే వారిపై ఆ వాహన యాజమానిపై కేసు నమోదు, వాహనం పై ముగ్గురు ప్రయాణించిన (త్రిబుల్ రైడింగ్ చేసిన), ప్రత్యేకంగా యువత త్రిబుల్ డ్రైవింగ్ చేసినట్లయితే చర్యలు, వాహనాదారులు రాంగ్ రూటు డ్రైవింగ్ చేసినట్లయితే, జాతీయ రహదారిపై అనుమతిలేని స్థలాలలో వాహనాలు పార్కింగ్ చేసినట్లయితే, వాహనాదారుని పై, అట్టి హెూటల్, దాబా, రెస్టారెంటు యాజమాన్యంపై కేసు నమోదు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ శాఖ, ఆర్‌టిఎ శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఇందులో వచ్చే వారం నుండి పోలీస్ శాఖ, ఆర్.టి.ఎ శాఖల ఆధ్వర్యంలో "స్పెషల్ డ్రైవ్" కండాక్టు చేసి ఆర్.టి.ఎ శాఖ ఎక్కువ ఫైన్ లు వేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇట్టి ఆదేశాలు సంబంధిత సిబ్బంది తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీచేశారు.

మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌గా వనిత ఏకగ్రీవ ఎన్నిక



వనితతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఆర్డీవో

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్‌గా ఉర్దొండ వనిత శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నెల 15న వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన వైస్‌చైర్‌పర్సన్ పోస్టుకు ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఖరారు చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆథరైజ్డ్ అధికారిగా ఆర్డీఓ రంగనాథ్‌ను నియమించారు. నూతన వైస్‌చైర్‌పర్సన్ కొరకు జరిగిన మునిసిపల్ ప్రత్యేక సమావేశంలో 10వ వార్డుకు చెందిన ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆర్‌డిఓ ప్రకటించారు. కామారెడ్డి పట్టణంలో 49 మునిసిపల్ వార్డులు, ఒక ఎక్స్-అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యేతో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరంకు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 30మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆయన తెలిపారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి సీల్డ్ కవర్‌లో ఉర్దొండ వనిత పేరు వచ్చిందని, వైస్‌చైర్‌పర్సన్ పోటీకి ఎవరు లేనందున ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇచ్చిన అనంతరం ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఇందుప్రియ, కమిషనర్ సుజాత, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పిట్లం

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయినట్లు కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలు కాగా జుక్కల్ నియోజకవర్గం ఒక భాగమైనందున , మండల తాసిల్దార్ వేణుగోపాల్ ఈవీఎంల నోడల్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహిస్తున్నందున కార్యాలయాన్ని సందర్శించినట్టు తెలిపారు. కౌంటింగ్ ఏర్పాట్లు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సజావుగా ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో స్టోర్ చేసిన ఈవీఎం లను సంగారెడ్డి కలెక్టర్ తో పాటు తాము వెళ్లి పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. జుక్కల్ నియోజకవర్గానికి 255 పోలింగ్ లెక్కింపు కౌంటర్‌లకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా ఒక్కొక్క టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, మైక్రో ఆఫీసర్ , టేబుల్ అసిస్టెంట్ ముగ్గురు ఆఫీసర్లు ఉండగా ఈవీఎం తీసుకురావడానికి , తీసుకుపోవడానికి ఒకరు చొప్పున వేర్వేరు వర్కర్లు ఉంటారని తెలిపారు. 14 టేబుల్స్ కు గాను ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ చొప్పున నియమించినట్టు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు సపరేట్ కౌంటింగ్ హాల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఇద్దరిని ఏజెంట్‌లుగా నియామకం చేసినట్టు తెలిపారు. కౌంటింగ్ 3 రోజుల వ్యవధి ఉన్నందున ప్రధాన కౌంటింగ్ అధికారులు ఈ సాయంత్రం లోపు రావలసి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వేణుగోపాల్ , డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ , ఆర్ ఐ శీతల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ నిల్వలో తేడా

- ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్
- కేసు నమోదుకు ఆదేశం

నవతెలంగాణ-బోధన్/ఎడపల్లి



రికార్డులు తనిఖీ చేస్తున్న కలెక్టర్

బోధన్ పట్టణంలోని పలు ఎరువులు, విత్తన ఫర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఏ.వీ.నారాయణ రావు అండ్ కంపనీ దుకాణంలో ఎరువులు,విత్తనాల అమ్మకాల వివరాలను వ్యాపారితో అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వ ఉన్న స్టాక్, అమ్మకాల వివరాలు రికార్డులో నమోదు, బిల్లుల వివరాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేసి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ అండ్ కంపెనీ విత్తన, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండడాన్ని గుర్తించిన కలెక్టర్ ఈ విషయమై డీలర్ ను ప్రశ్నించగా సరైన సమాధానం రాలేకపోయింది. అంతేకాకుండా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లో వివరాల నమోదులోనూ లోటుపాట్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, శ్రీనివాస్ అండ్ కంపెనీ దుకాణంపై కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని రెండు రోజుల్లోపు అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు పూర్తిచేసి తనకు నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా విత్తన అభివద్ధి సంస్థ అధికారి శ్రీకర్, ఇంచార్జి ఏడీఏ సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రగతి పనుల పరిశీలించిన కలెక్టర్

ఎడపల్లి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఏ.ఆర్.పీ క్యాంప్ లోని ప్రైమరీ స్కూల్, బోధన్ పట్టణం బురుడ్ గల్లీ లో గల ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, ఆయా దశలలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. అత్యవసర పనులను గుర్తిస్తూ, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేయించాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి అన్ని పనులు పూర్తి చేయించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడులను, వాటి పరిసరాలను శుభ్రం చేయించాలని అన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్న దష్ట్యా, వర్షపు జలాలు, మురుగు నీరు పాఠశాల ఆవరణలో నిలువ ఉండకుండా ముందస్తుగానే జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.దుర్గాప్రసాద్, ఈ.ఈ దేవిదాస్,ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యం, తాగునీటిపై దృష్టిసారించాలి

- కంపోస్ట్ షెడ్డులోని ఎరువును మొక్కలకు వాడాలి
- డీపీవో శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-మద్నూర్/నిజాంసాగర్



మద్నూర్‌లో కార్యదర్శులతో మాట్లాడుతున్న డీపీవో..



నిజాంసాగర్‌లో కంపోస్టు షెడ్డు పరిశీలన

మద్నూర్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలోని మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో మండల గ్రామ కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బాన్సువాడ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజ్ మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య హాజరయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రెండు అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : కంపోస్ట్ షెడ్డులోని తడి, పొడి చెత్త నుండి తయారైన ఎరువుని మొక్కలకు వాడాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. నిజంసాగర్ మండలంలోని మాగి గ్రామంలోనీ కంపోస్ట్ షెడ్డు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, నర్సరీని ఆయన శుక్రవారం పరిశీలించారు. నర్సరీలోనీ మొక్కలను ఎండిపోకుండా నిత్యం నీరందించాలని అలాగే గ్రామంలోని మల్టీపర్పస్ వర్కర్ల చేత తడి, పొడి చెత్తను సేకరించి దానిని ఎరువుగా తయారు చేయించి వాటిని విక్రయించాలని ఆయన పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అలాగే గ్రామంలో ప్లాస్టిక్ సంబంధించిన వ్యర్థాలను సేకరించి వాటిని రీసైకిల్ కోసం విక్రయించాలని ప్లాస్టిక్ ని ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని ఆయన పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కంపోస్ట్ షెడ్డులోని తయారైన ఎరువుని హరితహారం లో భాగంగా నాటే మొక్కలకు ఎరువుగా ఉపయోగించు కోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాగి పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

క్వారీ నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రయాణికులకు ప్రాణసంకటం

- ఇసుక లారీ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలు



గాయపడ్డ మహిళ.. ప్రమాదానికి కారణమైన లారీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండలంలో ఇసుక లారీలతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం సాయంత్రం మంజీరా బ్రిడ్జి వద్ద మూడో నెంబర్ ఇసుక క్వారీ నుండి ఇసుక లారీలు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి ప్రయాణికులు గమనించి 108లో ఆస్పత్రికి తరలించారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన సాకలి పండరి తన తల్లితో బిచ్కుంద నుండి కిష్టాపూర్ వస్తుండగా మార్గమధ్యలో మంజీరా నది బ్రిడ్జి వద్ద అతివేగంగా ఇసుక లారీ రావడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా పడింది దీనితో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా తోటి ప్రయాణికులు వారిని బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గురువారం ఇసుక తవ్విన గుంతలో పడి ఇద్దరు యువకులు మతి చెందిన ఘటన మరువకముందే మరో సంఘటన జరగడంపై బీర్కూరు మండల ప్రజలు ఇసుక క్వారీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తవ్వకాలు లోతుగా తవ్వకూడదని ఇసుక తరలించే వాహనాలు వేగాన్ని తగ్గించాలని మండల ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇసుక కార్యాలయం నిలిపే విధంగా చర్యలు చెప్పటం జరుగుతుందని హెచ్చరించారు.

రెసిడెన్షియల్ ఇంగ్లిష్‌మీడియం స్కూళ్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద 1వ తరగతి డే స్కాలర్ ఇంగ్లిష్ మీడియం నందు, 5వ తరగతిలో రెసిడెన్షియల్ ఇంగ్లిష్ మీడియంనందు ప్రవేశాలకు అర్హులైన షెడ్యూల్డ్ కులాల బాల, బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి రజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతిలో ప్రవేశానికి 1 జూన్ 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించిన వారు అర్హులని ఆమె తెలిపారు. కుటుంబ వార్షికాదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర ఉండాలని పేర్కొన్నారు. జనన తేదీ ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తు వెంట జతపరచాలని సూచించారు. 5వ తరగతిలో ప్రవేశానికి 4వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, బోనఫైడ్ జిరాక్స్ ప్రతులను జతపరచాలని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు జతపరచి కలెక్టరేట్‌లోని తమ కారాయాలయంలో జూన్ 7 న సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని, ఆ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా చూపించాలని సూచించారు. జూన్ 11న మధ్యాన్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్టు ఆమె తెలిపారు. దరఖాస్తు ఫారాలను కార్యాలయంలో పొందాలని, వివరాలకు 8328015942 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పశువైద్య కార్యాలయాన్ని పరిశీలించిన జేడీ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని పశు వైద్య కార్యాలయాన్ని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి జగన్నాథ్ చారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న మెడిసన్, పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి విషయాన్ని రికార్డుల్లో పొందు పర్చాలని అధికారులకు సూచించారు. ఈఎడి బస్వ రెడ్డి, సెంటర్ అసిస్టెంట్ లక్ష్మన్ రావు, వైద్యులు కిరణ్ దేశ్‌పాండే, ఉమామసహేర్‌బేగం, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జేడీ

ఇరిగేషన్ కార్యాలయంలో పిచ్చిమొక్కల తొలగింపు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం "నిర్మించారు.. వదిలేశారు" అనే శీర్షికతో శుక్రవారం నవతెలంగాణ పత్రికలో ప్రచురి తమైన వార్తకు అధికారులు స్పందించారు. వీఆర్ఏలను ఇరిగేషన్ కార్యాలయానికి పంపించి శుభ్రం చేయించారు. కార్యాలయం వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, కార్యాలయం లోపల ఉన్న చెత్తను శుభ్రం చేశారు. కానీ కార్యాలయానికి సంబంధిత అధికారి మాత్రం రాలేదు. అధికారి కోసం విఆర్ఏలు చాలా సేపు ఎదురు చూసి సాయంత్రం వరకు ఉండి వెళ్ళిపోయారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న పలువురు

కందకుర్తిలో కుక్కల హల్చల్

- పదిమంది కుక్క కాటుకు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామంలో గురువారం, శుక్రవారం రెండు రోజుల్లో పదిమంది కుక్క కాటుకు బలయ్యారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నలుగురు, శుక్రవారం ఆరుగురు కుక్కకాటుకు గురవడం తో వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసుకున్నారు. మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కందకుర్తి గ్రామానికి శునకాలు ఎక్కడ నుండి వచ్చాయో.. తమకు అర్థం కావడం లేదనీ, ప్రధాన రోడ్డుపై కనబడ్డ వారందరినీ కరుస్తున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామంలోకి వచ్చి ప్రజలకు భయభ్రాంతులను కలిగిస్తున్న శునకాలను రాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారని వారన్నారు. గ్రామపంచాయతీ వారు స్పందించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న శునకాలను తొలగింప జేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



గాయపడ్డ మహిళ

ఇసుక అక్రమ రవాణా ఆపాలి

- ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని బెజ్జోర గ్రామ శివారులో కప్పల వాగు నుండి కాంగ్రెస్ నాయకులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య, జెడ్పిటిసి చౌట్ పల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మోయిజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్ ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. బెజ్జోరా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టాలని కోరుతూ తాసిల్దార్, సీఐ, ఎస్ఐలకు వినతి పత్రం అందజేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. కనుక తక్షణమే ఇసుక రవాణాను అరికట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు పసుల ముత్తన్న, శంకర్ గౌడ్, పర్సన్ నవీన్ తదితరులు ఉన్నారు

మోపాల్ సింగిల్ విండో వైస్ చైర్మన్‌గా తిరుపతి



నియామక పత్రాన్ని అందుకుంటున్న తిరుపతి

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్‌గా తిరుపతిని ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో శుక్రవారం సంఘ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. ఎన్నికకు ఒకే ఒక నామినేషన్ రావడంతో సిర్పూర్ గ్రామానికి చెందిన డైరెక్టర్ తిరుపతిని ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నికల అధికారి పోషన్న ప్రకటించారు. ఈ ఎన్నికకు తొమ్మిది మంది డైరెక్టర్లు మద్దతు తెలిపారు. నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ.. తన ఎన్నికకు కీలక పాత్ర పోషించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లు కూడా ధన్యవాదాలు తెలుపుతూ సహకార సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, సతీష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సీఈఓ సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వినతి



పొద్దుటూరి వినయ్‌రెడ్డిని కలిసిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ రెడ్డిని తమ

నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి మార్గం చూపే విధంగా కృషి చేయాలని విన్నవించారు. ఈ విషయంపై స్పందించిన వినయ్ రెడ్డి సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు రాస నిత్యానందం , జనరల్ సెక్రటరీ గోజూరి అరుణ్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ పండ్ల రమేష్ , నందిపేట్ మండల అధ్యక్షులు చుక్కబొట్ల దేవన్న, మాక్లూర్ మండల అధ్యక్షులు గంగాధర్ గౌడ్, పట్టణ టౌన్ సెక్రటరీ ప్రవీణ్ పవార్ , ప్రకాష్ కానూరి గంగాసాగర్, సన్నీ, చిరంజీవి, పృథ్వీ, వేణు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు



భీంగల్‌లో...



మెండోరలో...

విత్తనాలను చట్టాలకు లోబడి విక్రయించాలి

- విత్తనాలు కొంటే రసీదు తీసుకోవాలి

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి: విత్తన వ్యాపారులు తప్పనిసరిగా విత్తన చట్టాలను అమలు పరచాలని మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మండల పరిధిలోని విత్తన వ్యాపారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధి లోని పలు విత్తన షాపులలో కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయా షాపుల్లో విత్తనాల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ.. విత్తన వ్యాపారస్తులందరూ విత్తన చట్టాలకు లోబడే విత్తనాల విక్రయాలు నిర్వహించాలన్నారు. కొనుగోలుదారు లందరికీ తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సిన బాధ్యత విత్తన వ్యాపా రులపై ఉంటుందని సూచించారు. మండల రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. విత్తనాల కృత్రిమ కొరతను నిరోధించడంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం విత్తన డీలర్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో నకిలీ విత్తనాలు రాకుండా పోలీసు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.ఆంజనేయులు, ఎస్ఐ రాజశేఖర్, మండల పరిధిలోని విత్తన వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ : విత్తన వ్యాపారులు తప్పనిసరిగా విత్తన చట్టాలను అమలు పరచాలని భీంగల్ మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ మండలకేంద్రంలోని విత్తన వ్యాపారులకు సూచించారు. కొనుగోలుదారులందరికీ తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సిన బాధ్యత విత్తన వ్యాపారులపై ఉంటుందని సూచించారు. సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. విత్తనాల కత్రిమ కొరతను నిరోధించడంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం విత్తన డీలర్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భీంగల్ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిబాబు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సిహెచ్ లక్ష్మి, పి భార్గవ్ పాల్గొన్నారు.

మెండోర : విత్తన కొనుగోలు రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని మండల అధికారులు కోరారు. మండల కేంద్రంలో గల విత్తన దుకాణాలను తహసీల్దార్ సంతోష్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ , ఎస్ఐ శ్రీనివాస్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. రానున్న వానకాలం సీజన్‌కి గాను రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించొద్దని దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి అని మండల అధికారులు అన్నారు. నకిలీ విత్తనలు విక్రయించే వారిని , కాలం చెల్లిన విత్తనాలు అమ్మిన ఉపేక్షించేది లేదని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠినంగా వ్యవహరించి చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన దుకాణాలలో తప్పనిసరిగా ధరల బోర్డు విత్తన నిల్వల బోర్డు ప్రదర్శించాలన్నారు. రైతుకు విధిగా రసీదు ఇచ్చి ఆ రసీదులో విత్తన రకం, లాట్ నెంబరు, అమ్మిన బ్యాగులు పూర్తి వివరాలు రాయాలని సూచించారు. అనంతరం దుకాణాలలో విత్తన రికార్డులను పరిశీలించారు. అలాగే విత్తన అమ్మకాల వివరాలు రిజిస్టర్ లలో రాయాలని సూచించారు. గ్రామాల్లో లైసెన్సుగల డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

బాల్కొండ : విత్తన వ్యాపారులు తప్పనిసరిగా విత్తన చట్టాలను అమలు పరచాలని బాల్కొండ మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మండల పరిధిలోని విత్తన వ్యాపారులకు సూచించారు. మండలకేంద్రంలోని విత్తన షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు.

మోపాల్ : మండల కేంద్రంలో రైతు ఆగ్రోస్ కేంద్రాలను తహసీల్దార్ రామేశ్వర్, ఎస్‌హెచ్ఓ గంగాధర్, వ్యవసాయ అధికారి రవీందర్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

నందిపేట్ : మండల వ్యవసాయాధికారిని జ్యోస్నా భవాని విత్తన, ఎరువుల దుకాణాలని తనిఖీ చేశారు. విత్తనాలు ఎరువులు బ్లాక్ చేయవద్దని ఎక్కువ రేటుకు అమ్మితే కేసు లు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏరోజుకు ఆరోజు రిపోర్టులు పంపించాలని దుకాణందారులకు సూచించారు. తనిఖీలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ వారు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో గల విత్తన కంపెనీలను పోలీసులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ వ్యవసాయ అధికారి హీరా జాదవ్ మాట్లాడుతు విత్తనాల కొనుగోలు చేసే విషయంలో రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి అని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు విత్తనాలకు సంబంధించి బిల్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ స్వాతిలత పాల్గొన్నారు.

రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రవీందర్, ఏఈఓ చక్రపాణి ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ.. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సందర్భంలో ఖచ్చితం గా రసీదు పొందాలని, ఆ రసీదును, విత్తన బ్యాగులను పంట కాలం పూర్తయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని తెలిపారు. లూజుగా ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన లైసె న్సు ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. ప్యాక్ చేసిన లేబుల్ కలిగిన విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



తారాచంద్‌ను ఐడిసిఎంఎస్ చైర్మన్‌గా నియమించాలి

- షబ్బీర్ అలీకి వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్‌గా బాదావత్ తారాచంద్ నాయక్‌ను నియమించాలని ప్రభుత్వ సలహాదారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం మహమ్మద్ షబ్బీర్ అలీని శుక్రవారం కామారెడ్డిలో జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. తారాచంద్ నాయక్ కో-ఆపరేటివ్ వ్యవస్థలో దాదాపుగా 25 ఏళ్ల అనుభవం ఉందని, ప్రస్తుతం డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ డి సహకార సొసైటీ చైర్మన్‌గా, ఐడిసిఎంఎస్ డైరెక్టర్‌గా ఉన్నారని తెలిపారు. గతంలో ఎన్‌డిసిసిబి డైరెక్టర్‌గా పని చేసిన అనుభవం సైతం ఉందని వివరించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో దాదాపుగా 3 లక్షలకు పైగా జనాభా కలగిన గిరిజనులకు ఇంతవరకు ఎలాంటి నామినేట్ పదవి లభించలేదని తెలిపారు. ప్రస్తుతం ఐడిసిఎంఎస్ చైర్మన్ పదవి ఖాళీ ఏర్పడిందని, ఆ పదవిని జిల్లాలో 10శాతం జనాభా కలిగిన గిరిజన సామాజిక వర్గానికి కేటాయించాలని మహమ్మద్ షబ్బీర్ అలీకి విన్నవించారు. షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో తారాచంద్ నాయక్‌తోపాటు జిల్లా ఎబిఎస్ ఎస్ అధ్యక్షులు చంద్రు నాయక్, జడ్పీ టీసి సభ్యులు మాన్సింగ్ నాయక్, ఫూల్ చంద్ నాయక్, తుకారాం నాయక్, బాల్‌రాజ్ నాయక్, చందర్ నాయక్, కార్యదర్శి, ఎబిఎస్ డిచ్ పల్లి మండల అధ్యక్షులు బలరాం నాయక్, లాల్ సింగ్ నాయక్, దత్తు నాయక్, కుమార్, మంగత్యా, కిషన్ నాయక్, మోతీరామ్, తదితరులు పాల్గొన్నారు.



షబ్బీర్ అలీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న బంజారా సేవా సంఘం సభ్యులు

పోషణ అభియాన్ యాప్‌లో చిన్నారుల బరువును నమోదు చేయాలి

- అంగన్వాడి టీచర్ల సమావేశంలో సిడిపిఓ జానకి

నవతెలంగాణ-రెంజల్

పోషణ అభియాన్ యాప్‌లో చిన్నారుల బరువులను ఎన్‌రోల్‌మెంట్ చేయాలని సిడిపిఓ జానకి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాంబాబులు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి, ప్రతి ఇంట్లో ఉన్న చిన్నారుల బరువులను చూడాలని ఆదేశించారు. ఈ సర్వేలో నిర్లక్ష్యం చేసే అంగన్వాడీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాల్లో రెండున్నర సంవత్సరాల పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించాలని వారికి సూచించారు. ప్రతిరోజు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, అంగన్వాడి కేంద్రం యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని వారన్నారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ రాంబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి, మండల పరిధిలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ జానకి

రేవంత్‌రెడ్డి.. ప్రవర్తన మార్చుకో

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సీఎం రేవంత్ తుగ్లక్ ప్రవర్తన మార్చుకోవాలని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సర్కార్ చిహ్నాలు, గుర్తులు మార్పుపై తెలంగాణ రాష్ట్ర రేవంత్ సర్కార్ ప్రజాభిప్రాయం తీసుకోకుండా మార్పులు, చేర్పులు సరికాదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని పక్కతోవ పట్టించడానికి, ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. ఎప్పటినుండో ప్రజల అఖంక్ష అయినా జిల్లాల పేర్ల మార్పు నిజామాబాదును ఇందూర్‌గా, ఆదిలాబాద్‌ను ఎదులాపురంగా, వరంగల్‌ను ఓరుగల్లుగా, మహబూబాబాద్‌ను మానుకోటగా, హైదరాబాద్ ను భాగ్యనగర్‌గా గతంలో డిమాండ్ చేయడం జరిగిందని, వాటిని మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అంటే రైతు రాజ్యం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు నిన్న రైతులపై అమానుషంగా పోలీస్ లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో బీఆర్ఎస్ రైతులకు సంకెళ్ల వేస్తె ఏగతి పట్టిందో రేవంత్ సర్కార్ కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోత అని, రేవంత్‌కు రైతులపై నిజంగా ప్రేమ ఉంటే రైతులకు సరిపడా కరెంటు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని అన్నారు. రైతు భరోసా గ్యారంటీని వెంటనే అమలు చేసి రైతులకు, కౌలు రైతులకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలువరి పంటకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పొగాకు ఉత్పత్తులతో అనారోగ్య సమస్యలు

- డాక్టర్ ప్రమోదిత

నవతెలంగాణ-రెంజల్

బీడీలు, సిగరెట్లు, జర్దా, గుట్కా పొగాకు ఉత్పత్తుల ద్వారా తయారయ్యే వాటిని తాగడం, నమలడం, పీల్చడం ద్వారా అనేక అనారోగ్యాలకు గురవుతా రని డాక్టర్ ప్రమోదిత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్ లు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రతి సబ్ సెంటర్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పొగాకు వాడడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, రక్తనాళాలు దెబ్బతినడం, గుండె సమస్యలు, చర్మవ్యాధులు సైడ్ ఎఫెక్ట్ వచ్చే అవకాశం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలలు, యువత, పొగాకు ఉత్పత్తు లకు దూరంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ ఈ ఇ,గబ్బర్ సింగ్, గ్రామ కార్యదర్శు లు శివకృష్ణ, రాజు, వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు భాగ్యమ్మ, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ప్రమోదిత

పొగాకు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

నవీపేట్ : మండల కేంద్రంలోని సిహెచ్‌సిలో పొగాకు దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ జీవితంలో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఉపయోగించ బోమని, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పరిచయస్తులందరికీ ఉపయోగించకుండా ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

అహల్యాబాయి వోల్కల్ జయంతి వేడుకలు



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని మారేపల్లి గ్రామంలో అహల్యాబాయి వోల్కల్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి అనంతరం జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అహల్యాబాయి చేసిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అక్షయ పటేల్, గజానంద్‌పటేల్, డోంగ్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధనుంజయ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

కామారెడ్డి

శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

334 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో 334 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయినదని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన 16 కేంద్రాలలో ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియ వేగవంతంగా సాగుతున్నట్టు పేర్కొన్నారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన కొనుగోళ్ల పూర్తిచేయాలని కృతనిశ్చయంతో పనిచేస్తున్నారన్నారు. కాగా జిల్లాలో ఇప్పటివరకు 54,150 మంది రైతుల నుండి రూ. 687 కోట్ల విలువైన 3,11,592 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ.638 కోట్లు జమ చేశామని తెలిపారు. 98 శాతం టాబ్ ఎంట్రీ పూర్తయినదని, ఒకటి రెండు రోజుల్లో మిగతా రైతులకు డబ్బులు వేస్తామని ఆయన తెలిపారు.

మత్తులో యువత చిత్తు



- జోరుగా గుట్కా, గంజాయి విక్రయాలు
- గుట్కాకు పర్మిషన్ ఉందంటూ బహిరంగంగా విక్రయాలు
- సరిహద్దు మండలంలో పర్యవేక్షణ లేక.. పక్కదారిపడుతున్న యువత

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

అసలే మారుమూల మండలం. పైగా రాష్ట్ర సరిహద్దులో ఉంది. అధికారుల పర్యవేక్షణ అంతంతే. వెరసి మత్తులో యువత చిత్తు అవుతుంది. సరిహద్దుల గుండా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న గుట్కా, గంజాయి విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కట్టడి చేయాల్సిన అధికారయంత్రాంగం పట్టనట్టు సరిహద్దు మండలంలో నిఘా పెట్టలేకపోతోనట్టు భోగట్ట. దీంతో యువత బంగారు భవిష్యత్తు మత్తులో చిత్తు అవుతుంది.

కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామ ప్రాంతాలలో నిషేధిత గుట్కాలు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ అమ్ముతుండడంతో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపకపోతే పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాను ఏదో సాకు చూపి విచ్చలవిడిగా పట్టణంలో క్రమవిక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో చదువుకునే విద్యా ర్థులు వాటిపై మక్కువ చూపుతున్నట్లు సమాచారం. ఇదే పూర్తిస్థాయిలో జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్ర భావం చూపుతుందని చదువుపై శ్రద్ధ అటు ఉంచితే ఆరోగ్యం క్షీణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వారంటున్నారు.

ప్రభుత్వం జీవో విడుదల చేయకుండా జీవో విడుదల చేశారంటూ దుకాణాలలో ఎక్కడపడితే అక్కడ గుట్కాలు దర్శనమిస్తున్నాయి. ఎవరైనా ఏమి అని అడిగితే ప్రభుత్వము అమ్ముకునేందుకు జీవోవచ్చిందని వారంటున్నారని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వము నిషేధిత గుట్కాలు, అక్రమ ఇసుక రవాణా, జూదము, తదితర వాటిపై ప్రత్యేకంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు నియమిస్తే వారు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాలేదేమో అందుకే చోద్యం చూస్తున్నారు అని అర్థం అవుతున్నట్లు వారంటున్నారు. ప్రభుత్వం నిషేధించిన ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులకు ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని వారు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేక పోలీసులు నియమించిన ఫలితం కనిపించలేదని వారు అంటున్నారు. నిషేధిత గుట్కాలపై పిల్లలు మక్కువ చూపుతున్నడంతో పెద్దలలో భయాందో ళనలకు చెందుతున్నారు. ఒక్కసారి విక్రయాలు జరిపే వారిని అధికారులు పిలిపించి వారికి ఇచ్చిన ప్రత్యేక జీవో ఏమిటో చూస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. మత్తు పదార్థాలను నిషేధించినప్పుడు తల్లిదండ్రుల ముఖంలో ఆనందం ఉండేదని ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ నిషేధిత గుట్కాలు కనిపించుతున్నడంతో పిల్లలు చెడు దారినపడతారేమో అని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. మండలం, పరిసర ప్రాంతాల్లో ఒక దుకాణం వ్యక్తి దగ్గరికి వెళ్లి నిషేధిత గుట్కాలు ఏ విధంగా అమ్ముతున్నావని అడిగితే మాకు అమ్మే వ్యక్తి మీరు ఎవరికి భయపడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పబ్లిక్‌గా అమ్ముకోవచ్చని చెప్పారని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఉన్నతాధికారులు స్పందించి గుట్కాలపై ఉక్కుపాదం మోపాలని మండల వాసులు కోరుతున్నారు.

7న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా పరిషద్ సాధారణ సర్వసభ్య సమావేశం జూన్ 7న ఉదయం పదిన్నర గంటలకు కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరం నందు జెడ్పి అధ్యక్షురాలు దఫేదార్ శోభ రాజు అధ్యక్షతన జరుగుతుందని జెడ్పి ముఖ్య కార్యనిర్వాహనాధికారి చందర్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావలసినదిగా ఆయన కోరారు. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చే రీతిలో అధికారులు సమగ్ర వివరాలతో సమావేశానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

బ్యాటరీ ట్రై సైకిళ్ల రిపేరింగ్‌పై శిక్షణ ఇచ్చుటకు మెకానిక్ రిపేరింగ్‌లో అనుభవం గల దివ్యాంగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మహిళా శిశుదివ్యాంగుల సంక్షేమాధికారి బావయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇద్దరు దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడంతో పాటు వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం క్రింద ఋణం అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు జూన్ 3న సాయంత్రంలోగా కలెక్టరేట్‌లోని 31గదిలో గల జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు కార్యాలయ పనివేళల్లో అధికారులను సంప్రదించవచ్చని బావయ్య ప్రకటనలో పేర్కొన్నారు.

ఉర్దూ టీచర్‌ల కొరత తీర్చి స్కూళ్లల్లో సౌకర్యాలు మెరుగుపర్చండి



ఉర్దూఅకాడమీ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూల గుచ్చం అందజేశారు. నియోజకవర్గంలో ఉర్దూ టీచర్ల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే భర్తీ చేయాలని కోరారు. అంతేకాకుండా మైనార్టీ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉపాధ్యాయుల కొరత వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కాగా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్టు నాయకులు తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారిలో లింగంపేట మండలం మాజీ ఎంపీపీ ఆసియా మోహిద్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ ఆరిఫ్ కలీం, షౌకత్ అలీ మైనార్టీ నాయకుల తదితరులున్నారు.

గొంగడికి యునెస్కో గుర్తింపు పట్ల హర్షం

నవతెలంగాణ-లింగంపేట్

కురుమల ప్రధాన వస్త్రం గొంగడికి యునెస్కో గుర్తింపు ఉత్తర్వులు జారీచేయడం పట్ల కురుమ సామాజిక వర్గం కురుమ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ కురుమ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కురుమల జీవితాల్లో గొంగడికి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఎక్కువగా గొర్రెల కాపరులు ఈ గొంగడి ఉపయోగిస్తారని ఇది చలికాలంలో వెచ్చగా, ఎండాకాలంలో చల్లగా, అదేవిధంగా వర్షాకాలంలో తడవకుండా కాపాడుతుందని అన్నారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన

- పోల్కంపేట్‌లో జాతర ప్రారంభం



ఎడ్లబండ్ల ప్రదర్శనలో గ్రామస్తులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో శుక్రవారం గ్రామ దేవతలకు జాతర ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా తొలి రోజు ఎడ్లబండ్ల ప్రదర్శన చేపట్టారు. ఆదివారం బురుగుల పోచమ్మ, నల్లపోచమ్మలకు ఎడ్ల బండ్ల ప్రదర్శన, సోమవారం బోనాలు, మంగళవారం రేణుక ఎల్లమ్మ యెడ్ల బండ్ల ప్రదర్శన, గురువారం రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరము మే చివరి వారం జూన్ మొదటి వారంలో గ్రామంలో వారంరోజుల పాటు, జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ జాతర ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రం పరిశీలన



మహిళా శక్తి కుట్టు మీషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు డిఆర్‌డివో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు డిఆర్‌డివో మురళీకృష్ణ సందర్శించి స్కూల్ పిల్లల యూనిఫామ్ కుట్టే వివరాలను ఏపిఎం జగదీష్‌ను అడిగి తెలుసుకున్నారు. యూనిఫాంల కుట్టుటపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఐకెపి సిబ్బందికి రివ్యూ నిర్వహించారు. స్కూల్ పిల్లల యూనిఫామ్ కుట్టడంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో చేస్తున్న వివిధ పాఠశాల రిపేర్ పనులను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి జిల్లా డీపీఎం వకుళ, స్థానిక ఏపిఎం జగదీష్, సీసీలు దత్తు, నారాయణ, రమేష్, శ్రీనివాసరెడ్డి, సాయిలు, రషీద్ సుజాత, మండల సమాఖ్య సిబ్బంది రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాంలు సకాలంలో అందజేయాలి

- డీఆర్‌డీవో చందర్‌నాయక్



స్టిచింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్‌డీవో

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రభుత్వ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు అందించనున్న స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందజేసేలా స్టిచ్చింగ్ పనులు పూర్తి చేయాలని డీఆర్‌డీవో చందర్‌నాయక్ సూచించారు. సదాశివనగర్ నగర్ మండలం లోని స్టిచింగ్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెస్‌లను తొందర కుట్టి పాఠశాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమైక్య అధ్యక్షురాలు శోబ ఎపియం రాజిరెడ్డి, సి.సిలు. విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

సీడ్స్‌షాప్‌లలో తనిఖీలు నామమాత్రం

- మోసపోయినా.. చర్యలు శూన్యం
- అధికారుల తీరుపై రైతుల గుస్సా



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని సీడ్స్ షాప్‌లలో వ్యవసాయ అధికారి కిషన్ , ఎస్సై నరేష్ శుక్రవారం నామమాత్రపు తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరీఫ్ సీజన్ కు గాను రైతులు పండించే పంటల విత్తనాలు, వరి వంగడాల నకిలీ విత్తనాలను సీడ్ షాప్ యజమానులు విక్రయించకుండా చూడాలని వ్యవసాయ శాఖను ఆదేశిస్తున్నప్పటికీ స్థానిక అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతేడాది ఒక పేరుగాంచిన సీడ్ షాపులో ఒక రైతు పెద్ద మొత్తంలో వరి వంగడాల విత్తనాలు సేకరించి విత్తినప్పటికీ మొలకెత్త లేకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం దక్కలేదు. మండలంలోని ఆయా గ్రామాల రైతులు క్రిమి కీటకాల రసాయన మందులు కొని స్ప్రే చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో స్థానిక జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ అధికారులపై మండిపడ్డప్పటికీ వ్యవసాయ అధికారుల తీరు మార్చుకోకపోవడంతో తిరిగి జిల్లా పరిషత్ సమావేశంలో వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో జిల్లా వ్యవసాయ అధికారిని దాడులు నిర్వహించి తమ తీరు మార్చుకోవాలని సీడ్ షాపులకు హెచ్చరికలు జారీ చేసినట్లు ఆరోపణలున్నాయి. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు తీరు మార్చుకొని సీడ్ షాప్ లలో కల్తీ విత్తనాలు , రసాయన మందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

మండలం క్యాసంపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించి పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ కొనసాగుతున్న టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్ పనులను పరిశీలించి రెండు రోజులలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణ సువిశాలంగా ఉన్నందున రాబోయే మూడు, నాలుగు రోజులలో యువత భాగస్వామ్యంతో శ్రమదానం, మొక్కల పెంపకం విరివిగా చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ రాజు, ఎంపీడీవో నాగ వర్ధన్, ఎంపీవో మలహరి, ఎంఈఓ ఎల్లయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ఆదిత్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించొద్దు



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించొద్దని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.గంటలకు ఎన్జీవోస్ కాలనీ కామారెడ్డి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సాప శివరాములు నేత మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు మెనిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన చేపట్టాలన్నారు. చేపట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. జీవో నెంబర్ (26)ను విడుదల చేసి కులగననా చేపట్టడానికి రూ.150 కోట్ల బడ్జెట్‌కు విడుదల చేసిందనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో ముగిసినందున దక్షిణమే ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని ఎన్నికలకు ముందే విడుదల చేసిన జీవో 26 ప్రకారం తక్షణమే బీసీకుల గణన ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి కులగనన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, మండల ఎంపీటీసీలు, జిల్లా జడ్పిటిసిల కు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీ కులం లేకుండా బీసీ రిజర్వేషన్లను పెంచకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు స్థానిక రిజర్వేషన్లు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత 18 శాతానికి బీసీలకు దక్కిందన్నారు. బీసీలకు అన్యాయం చేసిన పాపానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అట్టి ఘనత దక్కిందన్నారు.

ఈ రాష్ట్ర ప్రభుత్వమైనా కులగలను జరిపిన తర్వాతనే ఎలక్షన్ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అబ్రబోయినస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహనాచారి, ఆజీ అబ్దుల్ అజిత్, సాయగౌడ్, నగోజి నారాయణరావు, అల్వాల గోపాల్, కామారెడ్డిటౌన్ అధ్యక్షులు జుర్రీగల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లీ మండలంలోని లింబూరు గ్రామ మాజీ సర్పంచ్ రామ్ పటేల్ శుక్రవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లింబూర్ గ్రామాన్ని సందర్శించి, అనంతరం మృతుడు నివాసానికి వెళ్లి మాజీ సర్పంచ్ రామ్‌పటేల్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

లైసెన్స్‌పొందిన డీలర్‌ల వద్దనే కొనాలి

- విత్తనాలు కొనుగోలపై జాగ్రత్తలు వెల్లడించిన అధికారులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారిని

నవతెలంగాణ-సదాశివనగర్

లైసెన్స్ పొందిన డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏఈవోలు సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏ.ఈ.ఓ లు శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. సీల్ సరిగ్గా ఉన్న బస్తాలను, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి. బస్తా ప్యాకెట్‌పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతోపా టు నెంబర్, విత్తనరకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు పొందాలి. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు విత్తన సంస్థలు చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయరాదు. విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలి. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలుంటే వాటిని తీసుకోవడం ఉత్తమం. ఎరువులను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిసరైన బిల్లులు పొందాలి. డీలర్ బుక్‌లో రైతు విధిగా సంతకం చేయాలి. మిషన్‌కుట్టు ఉన్న ఎరువు బస్తాలు మాత్రమే కొనాలి. సీసంతో సీల్ ఉందో లేదో నిశి తంగా పరిశీలించాలి. బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తి దారుల వివరాలు ఉండాలి. కొనుగోలు చేసిన ఎరువులు విషయంలో ఏదైనా అనుమా నం వస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని' మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సూచించారు. ఏఈవోలు లక్ష్మి, శ్రీను నాయక్, కవిత, శీరిష పలు గ్రామాల్లో అవగాహన కల్పించారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | జూన్ 01, 2024 | www.navatelangana.com

అహల్యాబాయి జయంతి


చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శుక్రవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఖండోబా మందిరం వద్ద లోకమాత అహిల్య బాయి హెూల్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ నాయకులు మాట్లాడుతూ.. శిథిలమైన కాశీ, మధుర, ఉజ్జయిని ఆలయాలను ప్రభుత్వాలు పునరుద్ధించారని కోరారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు సిరిగిరి రాము, కార్యదర్శి గౌర్ గొండా, సభ్యులు అశోక్, నాగ్ గొండ, శ్రీనివాస్, గంగాధర్, భూమ్ గోండ, ప్రకాష్, ఈరు గోండా, శేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

లాలన వృద్ధాశ్రమంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు వితరణ


వృద్ధులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మండలంలోని అంకాపూర్ గ్రామంలోని లాలన వృద్ధాశ్రమంలో టవల్స్, పండ్లు ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్స్ శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు పట్వారి గోపి కృష్ణ మాట్లాడుతూ.. ఈ ఆశ్రమంలోని వారి అవసరాలను తెలుసుకొని స్పందించి ముందుకు వచ్చిన స్పాన్సర్ కార్యదర్శి పట్వారి తులసి సేవలకు అభినందనీయమని అన్నారు. తమ వంతు సేవలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రోటరీ కోశాధికారి లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షులు పుష్పకర్ రావు, ప్రవీణ్ పవార్, సభ్యులు గోనే దామోదర్, సత్యం, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

టైలరింగ్ సెంటర్లను ప్రారంభించిన ఏపిఎం


టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఏపిఎం

నవతెలంగాణ-రెంజల్

జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ ఆధ్వర్యంలో మండలంలో మహిళా శక్తి టైలరింగ్ సెంటర్లను శుక్రవారం ఏపీఎం చిన్నయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించాలన్న తలంపుతో సేర్ప్ ఆధ్వర్యంలో మండలంలోని రెంజల్, దూపల్లి, నీలా, సాటాపూర్, దండిగుట్ట గ్రామాలలో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 6,842 మంది విద్యార్థులకు 7553.5 మీటర్ల క్లాత్‌ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మాధవి, కోశాధికారి గంగమని, సీసీలు భాస్కర్, సునీత, రాజయ్య శివకుమార్, శ్యామల, కృష్ణ, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బీడీ టేకదార్ల కమిషన్ రేటు పెంపుదల


మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పని చేస్తున్న టేకదారులకు కమిషన్ రేటు పెంచారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హెూటల్‌లో సమావేశం నిర్వహించారని అన్నారు. వెయ్యి బీడీలకు 22 రూపాయల 60పైసలు పెరిగిందని తెలిపారు. ఇది ఏప్రిల్ 2024నుండి అమలు అవుతుందన్నారు. ఈ ఒప్పందం రెండు సంవత్సరాలు ఉంటుందని అన్నారు. సమావేశంలో తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు హితేంద్ర ఉపాధ్యాయ, కార్యదర్శి ధర్మేంద్ర గాంధీ, దేశాయి బీడీ ప్రొడక్షన్ మేనేజర్ రశ్మీ కాంత్ పటేల్, పీకేటీపీ మేనేజర్ రమన్ బాయ్ పటేల్, చార్ బాయ్ బీడీ ప్రొడక్షన్ మేనేజర్ పూర్ణచంద్రరావు, ఏఐటిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గోవర్ధన్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ఎండి ముక్రం భానుచందర్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, మన టేకేదారుల యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నర్సయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 వ సంవత్సరంలో పదవ తరగతి చదవిన పూర్వ విద్యార్థులు అంతా ఒకేచోట చేరి, ఆనందోత్సాహాలతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను పూలతో స్వాగతించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...గురువులు సన్మార్గం చూపడం వల్లే మేము ఈ స్థాయికి వచ్చామని, తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులదే అని అన్నారు. అనంతరం వారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ... చిన్న పిల్లల్లా కేరింతలు కొడుతూ...నృత్యాలు చేశారు.

సీసీకి సన్మానం


సీసీని సన్మానించిన డిఆర్డిఏ పిడి సాయాగౌడ్, తదితరులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పని చేసిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ సరోజను డిఆర్డిఏ పిడి సాయాగౌడ్ శుక్రవారం పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి సాయాగౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేయడం వల్ల పేదలకు సహాయం చేసే అవకాశం వచ్చిందని అన్నారు. ల్లా కేంద్రంలోని డిఆర్డిఏ పిడి ఛాంబర్ వద్ద ఏపీడి రవీందర్, డిపియం లు, ఏపియంలు ఘనంగా సత్కరించారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం సంబంధిత శాఖల అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పరీక్షల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్ల గురించి ఆయా శాఖల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12833 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్ష రాయనుండగా, వారి కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్షలు సాఫీగా నిర్వహించుటకు నియమించిన చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు ముందుగా ఆయా కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులు పరిశీలించాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎంలను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో జరుగుతుందన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, ఉదయం పది గంటలకు మెయిన్ గేట్లు మూసివేస్తారని తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపించేందుకు వీలుగా మహిళా పోలీసు సిబ్బందిని సైతం కేంద్రాల వద్ద నియమించాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అభ్యర్థులు బయోమెట్రిక్ పద్ధతిన తమ గుర్తింపును నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, లేనిపక్షంలో అభ్యర్థుల పరీక్ష పత్రాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిగణలోకి తీసుకోదని స్పష్టం చేశారు. ఒకసారి పరీక్షా కేంద్రం లోనికి వచ్చిన అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు తిరిగి పరీక్షా సమయం ముగిసేంత వరకు బయటకు వెళ్లకూడదని సూచించారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, షూస్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. రీజినల్ కో ఆర్డినేటర్, చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, తదితరులు అందరు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై వీరికి నిర్దేశిత తేదీలో శిక్షణ తరగతులు నిర్వహించి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పేర్కొనబడిన అంశాలను, నియమ నిబంధనల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్ రావు, డీఈఓ దుర్గాప్రసాద్, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకుడు పవన్, పోలీస్, ఆర్టీసీ, రవాణా, వైద్యారోగ్య, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్


పాల్గొన్న అధికారులు

సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తా

- మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

సమస్యల పరిష్కారానికై నిర్విరామ కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ అన్నారు .పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ.. 39 ఏజెండా అంశాలపై సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించినట్టు తెలిపారు..

విజిలెన్స్ ఎంక్వయిరీ పెట్టండి...

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహ రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. గత మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ 3 నుండి 400 వరకు అక్రమ ఇంటి నెంబర్లు ఇచ్చాడని అన్నారు.

మున్సిపల్ పరిధిలోని విశాఖ స్కూలు దగ్గర, తాజ్ గార్డెన్, యానం గుట్ట, ఎలైన్ బార్‌లలో నీటిపారుదల, ఇరిగేషన్, రెవెన్యూ భూములు కబ్జా చేశారని, కొత్త సీసాలో పాత సారలాగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని ధ్వజమెత్తారు. మున్సిపల్‌ను ఆగం చేసిన జిల్లా కలెక్టర్‌ను తక్షణమే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి

డిప్యూటీ సీఈఓ ఉద్యోగ విరమణ



నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

డిప్యూటీ సీఈఓగా విధులు నిర్వహించిన సుందర వరదరాజన్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. నందిపేట ఎంపీడీఓ బి.శ్రీనివాస్ రావు జిల్లా ప్రజా పరిషత్ ఇన్చార్జ్ డిప్యూటీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి


వినయ్ (ఫైల్)

నవతెలంగాణ-మోర్తాడ్

ద్విచక్ర వాహనంపై నిజామాబాద్ వైపు వెళ్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం మోర్తాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై నాలుగున్నర సమయంలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మినీ వెహికల్ ఢీకొనడంతో బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలయ్యాయి. కాగా 108 అంబులెన్స్‌లో నలుగురిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బైక్‌ను నడిపిస్తున్న మార్క వినయ్ (16) మృతి చెందినట్లు తెలిపారు. బైక్ పై ఉన్న మరో వ్యక్తి శివ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడని అశోక్ లైలాండ్ వాహనంలోని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. మృతి చెందిన వినయ్ గురువారం జన్మదిన వేడుకలను జరుపుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు


నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం ఇంటర్మీడియట్ కామర్స్, కెమిస్ట్రీ తో సప్లమెంటరీ పరీక్షలు ముగిశాయి. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షలు జరగగా మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 6,558 మందికి గాను 394 మంది విద్యార్థులు గైర్ హాజరు కాగా 6,164 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి శ్రీ టి. రవికుమార్ తెలియజేశారు. ఉదయం మొత్తం 33 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రజియుద్దిన్ అస్లాం, దేవరామ్ తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సెట్టింగ్స్ స్క్వాడ్ లు మొత్తం 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి 5 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం విద్యార్థులు 3,166 మందికి గాను 2,999 మంది హాజరు కాగా 167 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు. మధ్యాహ్నం మొత్తం 37 పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిటింగ్స్ స్క్వాడ్ లు 30 పరీక్ష కేంద్రం తనిఖీ చేయగా, జిల్లా ఇంటర్ విద్యా అధికారి 7 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశావర్కర్లు, తదితరులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి లోని రాజీవ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించరు. పొగాకు నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి చంద్రశేఖర్ తెలిపారు. ఆరోగ్య సిబ్బందితో పొగాకు వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల ప్రభుత్వం పొగాకు ఉత్పత్తుల నిషేధం, పాన్ గుట్కా అమ్మకాలను నిషేధించిన నేపథ్యంలో పోలీస్ శాఖ వారితో కలిసి పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో పొగాకు వల్ల కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, ప్రజల్లో మరింత పొగాకు ఉత్పత్తుల నిషేధంపై అవగాహన చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా. శిరీష, ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డా. శోభారాణి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. సాయి ఈశ్వరి, డా.చందన ప్రియ, సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్,పర్యవేక్షణ అధికారి రమణ, సుభాషిణి, సిద్దు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సభ్యులను ఆహ్వానించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శుక్రవారం 4 వ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పండరినాథ్, ప్రధాన కార్యదర్శి భోజన్న, కార్యదర్శి కిషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు జ్ఞానేశ్వర్ యూనిట్ కార్యదర్శి నివేదికను అందజేసి అందులోని అంశాలు సభ్యత్వం, పెన్షన్ కన్వర్షన్, ఐక్యాంపులు, జీవన ప్రమాణ పత్రం, పెన్షనర్స్ డే కార్యక్రమాలు, జాతీయ పండుగ కార్యక్రమాలు, విమోచన దినోత్సవాలు, విహారయాత్రలు, సాధించవలసిన సమస్యలు తదితర అంశాలపై నివేదికను సభ్యుల ముందు చదివి వినిపించారు. ఆర్థిక నివేదికను వై. గంగారాం చదివి విని పించారు. కార్యవర్గ సభ్యులు నివేదికలపై తమ అభిప్రాయాలను తెలిపారు. తదనంతరం రెండు నివేదికలను ఆమోదించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పండరినాథ్ మాట్లాడుతూ.. నూతన సభ్యులను సంఘంలోకి ఆహ్వానించాలని అన్నారు. ప్రతీ సభ్యునితో పత్రికా చందా చేయించాలని సూచించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్స్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని మన ఆర్మూర్‌లో నిర్వహించాలని అన్నారు. చివరగా జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పండరినాథ్‌ను గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.


సన్మానించిన పలువురు

వేసవి ఉచిత శిక్షణా క్యాంపు ముగింపు సమావేశం


ముగింపు సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి గ్రాండ్ మాస్టర్ కరాటే భోజన్న ఆధ్వర్యంలో పట్టణంలో సమ్మర్ ఉచిత శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా పీఆర్టీయు రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు మాదరి రాజన్న పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ శిబిరం రెండు షిఫ్ట్‌ల్లో జరిగిందని, మొదటి షిఫ్ట్ ప్రజ్ఞ ఐఐటి స్కూల్ ఆవరణలో 55 మందికి, సాయంత్రం కమల నెహ్రూ కాలనీ పాఠశాల ఆవరణలో 50 మందికి శిక్షణ ఇచ్చారు. అందులో సీనియర్ విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ గ్రాండ్ మాస్టర్ కరాటే భోజన్న, చంద్ర బోస్ ,సాయి తేజ నిర్వహించారు. గిరీష్ రెడ్ బెల్ట్, నిహాల్ బ్లూ బెల్ట్, భరత్ రాజు అర్జున్ బ్లూ బెల్ట్‌లు నదీమ్, కషప్, ఆర్యన్, ఆరుఫ్ గ్రీన్ బెల్ట్, 11 మంది ఎల్లో ఎల్లో బెల్ట్స్ సాధించారు. ఈ శిక్షణలో ఎంపికైన వారిని కరాటే భోజన్న, ముఖ్య అతిథి మాధవి రాజన్న నరేంధర్, హరి తైక్వాండో క్రీడాకారులను అభినందించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఎస్సై

నవతెలంగాణ-ఎడపల్లి



ఫర్టిలైజర్స్,, ఎరువుల దుకాణాల్లో కాలం చెల్లిన మందులు అమ్మినట్లయితే డీలర్లపై చర్యలు తప్పవని ఎస్సై వంశీకృష్ణారెడ్డి, తహసీల్దార్ గన్వాల్, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వరరావు డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం ఫర్టిలైజర్, ఎరువుల దుకాణాలను సందర్శించి పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి పెస్టిసైడ్ వరి విత్తనాల దుకాణంలో రికార్డులు పరిశీలించారు. రైతులు డీలర్ వద్ద కొనుగోలు చేసిన విత్తనాలతో పాటు, పిచికారి మందుల రసీదులను (బిల్లులను). జాగ్రత్త ఉంచుకోవాలని కోరారు.

అబ్దుల్ రహీమ్ సేవలు ఉత్తమమైనవి

నవతెలంగాణ-బోధన్


అబ్దుల్ రహీమ్‌ను సన్మానిస్తున్న డీఎం, సిబ్బంది

బోధన్ ఆర్టీసీ డిపోలో బస్ డ్రైవర్‌గా అబ్దుల్ రహీమ్ అందించిన సేవలు ఎనలేనివని డీ.ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ డిపోలో డ్రైవర్ అబ్దుల్ రహీమ్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులను ఒక స్థానం నుంచి వారి గమ్యస్థానానికి చేర్చడమనేది ఎంతో బాధ్యతగల ఉద్యోగమని అన్నారు. డ్రైవర్ విధి నిర్వహణలో ఎన్ని ఇబ్బందులున్న ప్రయాణికుల సంక్షేమం కోరుతారని, వారి విధులకు ఏది సాటిలేదని అభినందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దేశ స్థితిగతిని మార్చే శక్తి కార్మిక వర్గానిదే

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర సెక్రటేరియల్ సభ్యులు కేజీ రామచందర్

నవతెలంగాణ-ఆర్మూర్

దేశస్థితిగతినిమార్చే శక్తి కార్మికవర్గానిదేనని, విప్లవోద్యమ నిర్మాణంలో కార్మికులపాత్ర ఇరుసులాంటిదని సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ. రామచందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్రి గ్రామంలో మాస్‌లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ "రాజకీయ శిక్షణ తరగతులు" డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన రెండో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేశంలో విప్లవ కార్యక్రమం విజయవంతం చేయడంలో కార్మికవర్గం పాత్ర ప్రధానమని, విప్లవ విజయానికి నాయకత్వం వహించడంలో కార్మికవర్గం అగ్రభాగంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. మతతత్వ బీజేపీ పెట్టుబడీదారుల ఊడిగం చేస్తు పేదల పొట్టకొడుతున్నారన్నారు. దేశంలో పేదరికం పెరిగిపోతున్నదని, ప్రజల జీవన స్థితి పడిపోతుందని తెలిపారు. ప్రజలు సమస్యలతో అన్నామో రామచంద్ర అంటుంటే ప్రధాని మోడీ మాత్రం రామ జపం చేస్తూ ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగం, మహిళలపై అత్యాచారాలు, అకృత్యాలు పెరుగుతున్నాయన్నారు. ప్రధాని మోడీ తన హెూదాని మర్చిపోయి అబద్దాలను చెప్పుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఓట్ల కోసం ముస్లిం, హిందూ అంటు మత ఘర్షణలకు పూనుకుంటు న్నారని తెలిపారు. బీజేపీ చరిత్రను వక్రీకరిస్తుందని, సమాజానికి ఉపయోగ పడని మనువాదాన్ని తీసికొస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి . ప్రభాకర్, రాష్ట్రప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి దేవారం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ముత్తెన్న, ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, ఉపాధ్యక్షులు రమేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వీణ, అనిస్, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్, ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కిషన్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ మండలాల సంయుక్త కార్యదర్శి కిషన్, డివిజన్, వివిధ మండలాల నాయకులు ఆర్. దామోదర్, సాయిరెడ్డి, బాబన్న, అరవింద్, రమేష్, కిషోర్, ఆకుల. గంగారాం, . రాజన్న, అశోక్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామచందర్

ఎమ్మెల్యే పర్యటన తర్వాతే క్రమశిక్షణా చర్యలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల ఆనంద్‌పై ఎమ్మెల్యే విదేశీ పర్యటన తర్వాతే చర్యలుంటాయని పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మాగౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల ఆనంద్ మండల కేంద్రానికి చెందిన మహిళతో ' గురువారం అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె కేకలకు చుట్టుపక్కల వారు గమనించి ఆనంద్‌ను చితకబాది, పోలీసులకు అప్పగించారన్నారు. పోలీసులు కేసు నమోదు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఆయనపై స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విదేశీ పర్యటన నుండి వచ్చిన తర్వాత క్రమ శిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

తెరవే ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

గఫూర్ శిక్షక్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జూన్ 1 శనివారం సాయంత్రం 5 గంటలకు కర్షక్ బిఈడి కళాశాలలో మూడు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెరవే ప్రతినిధులు సమావేశంలో తెలియజేశారు. గఫూర్ శిక్షక్ రచన యుద్ధ గీతం, కాశ నరసయ్య రచన "చిత్రాలపై పద్య రూప స్పందన" ఎన్నీల ముచ్చట్లు ఆధ్వర్యంలో రూపొందించుకున్న "కవన సమీరాలు" కవితా సంకలనం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త, అక్షర వెలుగు, నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు, ప్రముఖ సామాజికవేత్త, సాహితీ పోషకులు తిమ్మయ్య గారి సుభాష్‌రెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, ముఖ్య విశిష్ట అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. సాహితీవేత్తలు అభిమానులు సకాలంలో హాజరు కావాలన్నారు. ఈ ప్రతినిధుల సమావేశంలో తెరవే బాధ్యులు గంగా ప్రసాద్, చంద్రకాంత్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-బాల్కొండ

చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు. బుధవారం సోన్‌పేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన అప్క నాగేంద్ర అనే యువకుడుకి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం నాగేంద్ర మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామములో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించినట్టు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారని చెప్పారు. అనంతరం పడకల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులందరూ ఎమ్మెల్యేను శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పడకల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు, విత్తనాలపై బీఆర్ఎస్‌ది అబద్ధపు ప్రచారం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- షబ్బీర్‌ను కలిసిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉర్దొండ వనిత రవి

నవతెలంగాణ - కామారెడ్డి

ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్ కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు జరగడంలేదని, విత్తనాలు లభించడం లేదని, అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా ఉరుదొండ వనిత రవి ప్రమాణ స్వీకారం అనంతరం మర్యాదపూర్వకంగా ప్రభుత్వ సలహా దారును కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు పాల్పడ్డారన్నారు. కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుందనీ, భూ కబ్జాలు, ఇంటి పర్మిషన్లకు లంచాలు లేకుండా అందరికీ ఒకేలా పాలన అందిస్తుందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఛీ కొట్టారని, అవినీతితో నిండిపోయి బిఆర్ఎస్ పార్టీ కంపు కొడుతుందని తెలిపారు. రబి (యాసంగి) సీజన్లో రికార్డ్ స్థాయిలో ఎప్పుడు లేని విధంగా నెలరోజు ముందే మే 30లోపు 99 శాతం ప్యాడి కొనుగోలు పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 94 శాతం మంది రైతులకు వారి అకౌంట్లో డబ్బులు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది అన్నారు. ఇప్పటివరకు 3 లక్షల 11 వేల 598 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం అన్నారు. గతంలో జూన్ 15 వరకు రైతుల వద్ద నుండి ప్యాడి కొనుగోలు చేసేవారు కానీ ఈసారి మే 30 వరకు పూర్తిస్థాయిలో ప్యాడి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారితో మాట్లాడి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అన్నారు. జీలుగు, పెద్దజనుము జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 3,800 బ్యాగులు అందించామని ఇంకా అందుబాటులో ఉన్నాయని, కేసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనావృష్టి వల్ల ఆరుసార్లు పంట నష్టపోతే ఒక్కసారి కూడా పంట నష్టపరిహారం అందించలేదని, కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదని అన్నారు. కేసిఆర్ వేల కోట్ల అవినీతితో మేడిగడ్డ కృంగిపోయిందనీ, పంటలకు నీరు అందుతాయన్న రైతుల ఆశలు సన్నగిల్లాయని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ జైలుకుపోయే రోజులు దగ్గరపడ్డా యన్నారు.

ఇక బీఆర్ఎస్ నాయకత్వం వెళ్లాల్సింది ప్రజల వద్దకు కాదు.. జైలుకే అన్నారు. అకాల వర్షాలు, వడగళ్లకు పంట నష్టపోయిన కామారెడ్డి నియోజకవర్గంలో పదివేల ఎకరాలకు 9500 మంది రైతులకు 100 కోట్ల నష్టపరిహారం అందించి ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించిందనీ, రైతుల పంట బీమా రుసుము కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని మార్చారని సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం మాత్రమే రూపొందించాం.. ఎలాంటి చిహ్నాలను మార్చలేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, బీబీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు పున్న రాజేశ్వర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వనితను సన్మానిస్తున్న షబ్బీర్ అలీ

సహజీవనం చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- ఆర్డీవో కార్యాలయం ఎదుట బాధితురాలి ఆందోళన

నవతెలంగాణ-బోధన్



సహజీవనం చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆర్డీవో కార్యాలయం శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వర్ని మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన లగ్నేశ్వరి మాట్లాడుతూ.. అదే గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి తనకు మాయమాటలు చెప్పి హైదరాబాద్ తీసుకువెళ్లాడని అన్నారు. రెండు సంవత్సరాల పాటు సహజీవనం చేశాడని ఫలితంగా తనకు పాప జన్మించిందని తెలిపారు. అప్పటినుండి తనను పట్టించుకోవడంలేదని వాపోయింది. అనంతరం ఆర్డీవో కార్యాలయ పాలనాధికారికి ఆమే తల్లితో కలిసి వినతిపత్రం అందజేసింది. తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె వినుపత్రంలో పేర్కొన్నారు.

న్యాయవాదుల ఆరోగ్యబీమాకు రూ.7కోట్లు కేటాయింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆరోగ్యభీమా ప్రీమియంకు ఏడుకోట్ల రూపాయలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి, నిజామాబాద్‌బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాద వృత్తిలో ఉన్న వేలాదిమందికి ప్రయోజనకారిగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వారు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా భీమా ప్రీమియం చెల్లించడం అభినందనీయమని వారు తెలిపారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్లు న్యాయవాదుల సంక్షేమ నిధికి నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

ఆదివాసి నాయక పోడు ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ ఎంఆర్ గార్డెన్‌లో జిల్లా ఆదివాసి నాయక పోడు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షులు గాండ్ల రామ్ చందర్, అధ్యక్షులు బండారు భోజన్న, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శంకర్, జిల్లా ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ హాజరై మాట్లాడారు. ఎస్ఎస్‌సీలో 9.0 జీపీఏ నుండి 10/10 వచ్చిన 25 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ 900పైన మార్కులు వచ్చిన ఇద్దరు విద్యార్థులను, ఖోఖోలో మంద రిషిక్ నేషనల్‌లో ఆడి, ఇంటర్నేషనల్ నేపాల్‌లో ఆడబోతున్న క్రీడాకారుణ్ణి సన్మానించి మెమోంటోలు ప్రదానం చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసి నాయకపోడు విద్యార్థుల చదువుకోసం అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉండి మంచి ఉద్యోగాలు చేయాలని, జాతికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆదివాసి నాయకపోడ్ ఉద్యోగుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కోసేడుగు రవి, గౌరవ అధ్యక్షులు బండారి భోజన్న, మాజీ అధ్యక్షులు గడ్డం శంకర్, సేవ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు లోలం గంగాధర్, కోశాధికారి శానం పవన్, ధాత్రి అంజయ్య, మూఢ అశోక్, అడ్వైసర్ తడపాకల్ మారుతి, కంచు సతీష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


విద్యార్థులను సన్మానించి పురస్కారాలు అందజేసిన సంఘం నాయకులు

కామక్కచెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు


వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-బోధన్

సాలూర గ్రామ కామక్క చెరువును కొంతమంది వ్యక్తులు పంటలు సాగు చేస్తూ దాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఆయకట్టు రైతులు కల్లూరు లక్ష్మణ్, సంగెపు దత్తు, సాయిలు సాలురా తహసీల్దార్ రమేష్‌కు ఫిర్యాదు చేశారు. లేకుంటే రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అనంతగ్యాస్ ఏజెన్సీ ముందు ఏఐటీయూసీ ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అనంతగ్యాస్ ఏజెన్సీ ముందు ఏఐటీయూసీ ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఆనంత్‌గ్యాస్, శేఖర్‌గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్న డెలివరీ కార్మికుల 5వ రోజు సమ్మెలో భాగంగా అనంత్ గ్యాస్ ఏజెన్సీ ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి హనుమాన్లు మాట్లాడుతూ.. ఐదు రోజులుగా సమ్మె చేస్తుంటే యాజమాన్యం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన చార్జీలను కూడా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఇప్పించక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, యాజమాన్యం స్పందించి కార్మిక సంఘ నాయకులకు కార్మికులను పిలిచి సమస్య పరిష్కరించాలని లేనియెడల సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు గాండ్ల సాయన్న, నాయకులు రవికుమార్, బాల లింగం, బబ్లు, రాజు, నయీమ్ గంగాధర, ప్రసాద్, శివకుమార్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పోతంగల్ గ్రామ సభ

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి మారుతి (ఎంపిఓ) అధ్యక్షతన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ చంద్రకాంత్ గత సంవత్సర జమా ఖర్చుల వివరాలు తెలిపారు. అనంతరం గ్రామసభకు హాజరైన ప్రజలకు ఏవైనా అత్యవసర సమస్యలు ఉంటే, సత్వరమే పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కొందరు నీటి సమస్యపై అడగగా, సత్వరమే పరిష్కరిస్తామన్నారు. కొంతమంది తమ నల్లాలకు అమర్చిన చెర్రా/గోళీలను తొలగించిన్నారని, దీనివల్ల ఇతరులకు ఇబ్బంది కరంగా మారిందని, కాబట్టి వారిపై చర్యలు తీకుంటామని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారిని సుప్రియ మాట్లాడుతూ.. జీలుగ విత్తనాలు రైతుల కొరకు సిద్ధంగా ఉన్నాయని, కావలసిన రైతులు తనను సంప్రదించాలని తెలిపారు. అంతేకాకుండా విత్తనాలపై ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే అధికారులకు తెలియచేయాలని కోరారు. సహకార సంఘ విత్తనాల గురించి అడిగిన ప్రశ్నకు, ఒక లాట్ నెంబర్‌లోని విత్తనాలపై తాము ఎంక్వయిరీ చేస్తున్నామని త్వరలో వివరాలు తెలుపుతామ్మన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ తరపున విజయ్‌హాజరై సమస్యలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా తెలియచేస్తే, ఏఈతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు.


సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసు

ఎమ్మార్పీ ధరకు విత్తనాలు అమ్మాలి
మండల టాస్క్ ఫోర్స్ టీం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని మండల టాస్క్ ఫోర్స్ టీం అన్నారు. మండలంలోని ఎమ్మార్వో, ఎస్సై, వ్యవసాయ అధికారిని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేసుకొని పలు విత్తన కంపెనీలలో తనిఖీ చేసినట్టు మండల వ్యవసాయ అధికారి దేవిక తెలిపారు. దీనిలో భాగంగా స్టాక్ రిజిస్టర్స్, ప్రాసెసింగ్ రిజిస్టర్స్, ఇన్వాయిస్, విత్తన నిల్వలను తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీ ధరకు విత్తనాలు విక్రయించాలని, రైతులకు విత్తనాలకు సంబంధించిన రసీదును ఇవ్వాలని సూచించారని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి మండల వ్యవసాయ అధికారి దేవిక, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చెరువులో దూకి ఆత్మహత్య

- కడుపు నొప్పి భరించలేక..

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన ఆకుల మహేష్(29) రెండు సంవత్సరాల నుంచి కడుపు నొప్పి తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది స్థానిక చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ఈ.సాయన్న వివరాల ప్రకారం.. మహేష్ గుమస్తాగా పనిచేసేవాడు. తరచుగా కడుపు నొప్పి రావడంతో తాగుడుకు బానిస అయ్యాడని తండ్రి సాయిలు తెలిపినట్లు ఎస్సై చెప్పారు. గురువారం సుమారు రెండు గంటలకు ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పాడన్నారు. మృతదేహం చెరువులో తేలడం తో తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం బోధన ఏరియా ఆసుప త్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.